కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకటి రోజులే..

- ఉచిత కరెంట్ కాదు కదా.. ఉన్న కరెంట్‌ను బంద్ చేయడమే ఆ పార్టీ నైజం
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- జోరుగా ఇంటింటి ప్రచారం • రోడ్ షోలో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు

ఇబ్రహీంపట్నం రూరల్ : ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

తుర్కయాంజాల్, నవంబర్ 21 : కాంగ్రెస్‌కు ఓటేస్తే ఉచిత కరెంట్ ఇస్తామంటున్నారని, ఉచిత కరెంట్ కాదు కదా ఉన్న కరెంట్ పోయి ప్రజలకు చీకటి రోజులు తప్పవని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్, మునగనూర్, తొర్రూర్, బ్రాహ్మణపల్లి, రాగన్నగూడ, మన్నెగూడ, తుర్కయాంజాల్, కమ్మగూడలో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రూ.2931 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాయ మటలను చెప్పి మోసం చేయాలని చూస్తున్నదని వివరించారు. ప్రజలు సీఎం కేసీఆర్‌ను విశ్వసిస్తున్నారని అన్నారు. ప్రజలంతా కారు గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్, డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, కౌన్సిలర్లు శ్రీలత, స్వాతి, సంగీత, మల్లేశ్, జ్యోతి, కీర్తన, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు కొండంత అండ

యాచారం : సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు కొండంత అండ అని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. మండలంలోని తమ్మలోనిగూడ, చింతపట్ల, మొండిగౌరెల్లి గ్రామాలలో సోమవారం రాత్రి ఆయన రోడ్‌షో నిర్వహించారు. గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వ పథకాలే బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్ని ఎత్తుగడలకు పాల్పడినా పట్నం గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేసేది సీఎం కేసీఆరే అని అన్నారు. ఎన్నికల ముందొచ్చి మాయమాటలు చెప్పే కాంగ్రెస్ నాయకుల మాయ మాటలను నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జంగమ్మ, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాచ్చ భాష, సర్పంచ్‌లు సంతోష, కృష్ణ, నాయకులు చిన్నోళ్ల యాదయ్య, కాలె మల్లేశ్ పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేయండి

పెద్దఅంబర్‌పేట : కారు గుర్తుకు ఓటేసి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు దండెం రాంరెడ్డి, కంచర్ల సత్యనారాయణరెడ్డి కోరారు. మంగళవారం స్థానిక నాయకులతో కలిసి పెద్దఅంబర్‌పేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరెంటు కష్టాలు తీసుకొచ్చే కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు చెరుకూరి రేణుక, నాయకులు బాలకృష్ణగౌడ్, జగన్, పిల్లి నగేశ్, ఎండీ సత్తార్, అచ్యుత్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

ఇబ్రహీంపట్నంరూరల్ : మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ఇబ్రహీంపట్నం మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎలిమినేడు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.

జోరుగా గులాబీ ప్రచారం

మంచాల : మంచాల మండలం ఆరుట్ల, లోయపల్లి, మంచాల, జాపాల, అస్మత్‌పూర్ తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో చిందం రఘుపతి, సేవ్యానాయక్, హరిప్రసాద్, రాంరెడ్డి, చంద్రకాంత్, సతీశ్, మల్లప్ప, వట్టి జంగయ్య, వీరేశ్, మంచాల రవి పాల్గొన్నారు.

మంచాల: ఆరుట్లలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పెద్దఅంబర్‌పేటలో ప్రచారం చేస్తున్న దండెం రాంరెడ్డి, కంచర్ల సత్యనారాయణరెడ్డి తదితరులు

యాచారం: రోడ్‌షోలో పాల్గొన్న గులాబీ శ్రేణులు, ప్రజలు

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా క్లయింట్లు షెడ్యూల్‌లో వివరించిన విధంగా షెడ్యూల్ ఆస్తిని రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్ మండలం, చిల్కూర్ గ్రామం వాస్తవ్యులు, తమ పేర్లకు ఎదురుగా తెలిపిన ప్రకారం భూమి ఏకైక మరియు పూర్తి యజమానులు మరియు శాంతియుత స్వాధీనదారులుగా క్లెయిమ్ చేయబడుతున్న దిగువ తెలిపిన వ్యక్తుల నుండి కొనుగోలు చేయుటకు ఉద్దేశిస్తున్నారు.

ఆస్తిలో ఎవరైనా వ్యక్తి/లు ఏదేని హక్కు, టైటిల్, అభ్యంతరం,క్లెయిమ్‌లు లేదా ఏదేని స్వభావం కలిగిన ప్రయోజనం కలిగి ఉంటే, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 15 (పదిహేను)రోజులలోగా దాని యొక్క డాక్యుమెంటరీ రుజువుతో దిగువ సంతకందారుకు తెలియజేయవల్సిందిగా ఇందుమూలముగా కోరబడుతున్నారు.

సదరు కాలవ్యవధి తర్వాత షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఏ విధమైన క్లెయిమ్ అనుమతించబడదు.

షెడ్యూల్ ఆస్తి

తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్ మండలం, చిల్కూర్ గ్రామం వద్ద గల దిగువ తెలిపిన విధంగా సర్వే నంబర్లలో 3 ఎకరాల 38 గుంటల విస్తీర్ణపు భూమి యావత్తూ మరియు సరిహద్దులు.

యజమాని/ పట్టాదారు పేరు.	సర్వే నం.	ఎ- గుంటలు	సరిహద్దులు			
			తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం
బక్క జెకరయ్య తండ్రి బక్క చంద్రయ్య లేట్	6	1.18	గండిపేట చెరువు	ఉప్పలగల్ల సమ్మయ్యకి చెందిన భూమి	గునుగుర్తి ప్రేమమ్మ, & గునుగుర్తి జయవర్ధన్‌కి చెందిన భూమి	ఉప్పలగల్ల లక్ష్మికి చెందిన భూమి
ఉప్పలగల్ల లక్ష్మి భర్త కాడిగల్ల రాములు లేట్	23/అ	0.09	గండిపేట చెరువు	ఉప్పలగల్ల సమ్మయ్యకి చెందిన భూమి	బక్క జెకరయ్యకి చెందిన భూమి	ఉప్పలగల్ల ప్రసాద్‌కి చెందిన భూమి
ఉప్పలగల్ల ప్రసాద్ తండ్రి ఉప్పలగల్ల చంద్రయ్య	23/ఆ	0.09	గండిపేట చెరువు	ఉప్పలగల్ల సమ్మయ్యకి చెందిన భూమి	ఉప్పలగల్ల లక్ష్మికి చెందిన భూమి	గున్‌గుర్తి జగన్ & గున్‌గుర్తి గణేష్ కి చెందిన భూమి
గున్‌గుర్తి జగన్ తండ్రి గున్‌గుర్తి కిష్టయ్య లేట్	23/ఇ	0.04	గునుగుర్తి గణేష్‌కి చెందిన భూమి	ఉప్పలగల్ల సమ్మయ్యకి చెందిన భూమి	ఉప్పలగల్ల ప్రసాద్‌కి చెందిన భూమి	కనగల్ల సమ్మయ్యకి చెందిన భూమి
గున్‌గుర్తి గణేష్ తండ్రి గున్‌గుర్తి కిష్టయ్య	23/ఈ	0.05	గండిపేట చెరువు	గున్‌గుర్తి జగన్‌కి చెందిన భూమి	ఉప్పలగల్ల ప్రసాద్‌కి చెందిన భూమి	కనగల్ల సమ్మయ్యకి చెందిన భూమి
కనగల్ల సామయ్య తండ్రి కనగల్ల పోషయ్య లేట్	23/ఉ	0.09	గండిపేట చెరువు	ఉప్పలగల్ల సమ్మయ్యకి చెందిన భూమి	గున్‌గుర్తి జగన్ & గున్‌గుర్తి గణేష్‌కి చెందిన భూమి	తీగాపురం పెంటా రెడ్డికి చెందిన భూమి
గున్‌గుర్తి జయవర్ధన్ తండ్రి గునుగుర్తి జయవంత్	7/ఇ	0.22	గునుగుర్తి ప్రేమమ్మ, జి.ఆంధ్రా & మొయినాబాద్ సాయిలుకి చెందిన భూమి	ఉప్పలగల్ల సమ్మయ్యకి చెందిన భూమి	బక్క వసంత, బక్క ప్రభాకర్, బక్క దేవదాస్ & బక్క జెకరయ్యకి చెందిన భూమి	బక్క జెకరయ్యకి చెందిన భూమి
ఉప్పలగల్ల నర్సింహ తండ్రి ఉప్పలగల్ల రామయ్య	18/2ఆ	0.03	గండిపేట చెరువు	ఉప్పలగల్ల యాదమ్మకి చెందిన భూమి	గండిపేట చెరువు	జి. ఆంధ్రాకి చెందిన భూమి
ఉప్పలగల్ల యాదమ్మ భర్త ఉప్పలగల్ల సమ్మయ్య	18/2అ	0.02	ఉప్పలగల్ల నర్సింహకి చెందిన భూమి	ఉప్పరగల్ల సాయిలుకి చెందిన భూమి	గండిపేట చెరువు	జి. ఆంధ్రాకి చెందిన భూమి
ఉప్పరగల్ల సాయిలు తండ్రి ఉప్పరగల్ల లక్ష్మయ్య లేట్	18/2ఈ	0.02	ఉప్పలగల్ల యాదమ్మకి చెందిన భూమి	బక్క వసంతకి చెందిన భూమి	గండిపేట చెరువు	జి. ఆంధ్రాకి చెందిన భూమి
బక్క వసంత భర్త లేట్ బక్క చంద్రయ్య	18/2ఇ/1	0.01	ఉప్పరగల్ల సాయిలుకి చెందిన భూమి	బక్క దేవదాస్‌కి చెందిన భూమి	గండిపేట చెరువు	గున్‌గుర్తి జయవర్ధన్‌కి చెందిన భూమి
బక్క దేవదాస్ తండ్రి లేట్ బక్క చంద్రయ్య	18/2ఇ/3	0.01	బక్క వసంతకి చెందిన భూమి	బక్క ప్రభాకర్‌కి చెందిన భూమి	గండిపేట చెరువు	గున్‌గుర్తి జయవర్ధన్‌కి చెందిన భూమి
బక్క ప్రభాకర్ తండ్రి బక్క చంద్రయ్య లేట్	18/2ఇ/2	0.01	బక్క దేవదాస్‌కి చెందిన భూమి	బక్క జకరయ్యకి చెందిన భూమి	గండిపేట చెరువు	గున్‌గుర్తి జయవర్ధన్‌కి చెందిన భూమి
బక్క జెకరయ్య తండ్రి బక్క చంద్రయ్య లేట్	18/2ఉ	0.01	బక్క ప్రభాకర్‌కి చెందిన భూమి	ఉప్పలగల్ల సమ్మయ్యకి చెందిన భూమి	గండిపేట చెరువు	గున్‌గుర్తి జయవర్ధన్‌కి చెందిన భూమి
గున్‌గుర్తి ప్రేమమ్మ భర్త గున్‌గుర్తి లాజర్	21/1	0.03	గండిపేట చెరువు	గున్‌గర్తి జయవర్ధన్‌కి చెందిన భూమి	మొయినాబాద్ సాయిలుకి చెందిన భూమి	బక్క జెక్కరయ్యకి చెందిన భూమి
గున్‌గుర్తి ప్రేమమ్మ భర్త గున్‌గుర్తి లాజర్	22/అ	0.13				
జి ఆంధ్రా తండ్రి జి. పెంటయ్య	22/ఆ	0.08	గండిపేట చెరువు	గున్‌గర్తి జయవర్ధన్‌కి చెందిన భూమి	ఉప్పరగల్ల సాయిలు,ఉప్పలగల్ల యాదమ్మ & ఉప్పలగల్ల నర్సింహకి చెందిన భూమి	మొయినాబాద్ సాయిలుకి చెందిన భూమి
మొయినాబాద్ సాయిలు తండ్రి మొయినాబాద్ రామయ్య లేట్	22/ఇ	0.07	గండిపేట చెరువు	గున్‌గర్తి జయవర్ధన్‌కి చెందిన భూమి	జి. ఆంధ్రాకి చెందిన భూమి	గున్‌గుర్తికి ప్రేమమ్మకి చెందిన భూమి
	మొత్తం	3.38				

సం/-
ఆర్. ఎల్లారెడ్డి,
ఆర్. వరలక్ష్మి,
M/s. ఎల్లా లీగల్, అడ్వకేట్స్,
302, మా నివాస్, ప్లాట్ నం. 90/MIG, ఫేస్-II, ధర్మారెడ్డి కాలనీ, హైదర్‌నగర్,
హైదరాబాద్ - 085, **Email:yellareddy@yellalegal.com; Mobile: 9246530551**

22-11-2023